క్లుప్తంగా

పోలీసుల ముమ్మర తనిఖీ



వాజేడు: మండల పరిధిలో జగన్నాథపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు బుధవారం వాహన తనిఖీలను నిర్వహించారు. జాతీయ రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులోని బ్యాగులను సోదాలు చేశారు.

ఉత్తమ అవార్డుకు ఎంపికైన విజయనిర్మల



ఎస్ఎస్ తాడ్వాయి : స్థానిక పీహెచ్‌సీలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న ఊకె విజయనిర్మల ఉత్తమ స్టాఫ్‌నర్సు అవార్డుకు ఎంపికైంది. గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ శంకుస్థాపనకు రానున్న నేపథ్యంలో ఆయన చేతుల మీదుగా అవార్డు అందుకోనుంది. పీహెచ్‌సీలో నార్మల్ డెలవరీలు చేయడంతో పాటు వరదల సమయంలో అందించిన సేవలు, ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గుర్తించి ఆమెను అధికారులు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

సంఘం అభివృద్ధికి సహకరించాలి



మహాముత్తారం: సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ సోమశాంతకుమార్ అన్నారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో చైర్మన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెట్రోల్‌పంప్ నిర్మాణం కోసం భూసేకరణ చేయాలని తీర్మానించారు. అనంతరం అర్హులైన రైతులకు రుణాలు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాజయ్య, కొడపర్తి శ్రీశైలం, ఊకంటి జయపాల్‌రెడ్డి, కంపె రాజయ్య, అజ్మీరా సుజాత, సోదారి మల్లమ్మ, సీఈఓ మార్క శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు,

పరామర్శ



టేకుమట్ల(రేగొండ): రేగొండకు చెందిన సాదన పెల్లి శంకరయ్య, గజ్జల సాంబయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, గండి తిరుపతి, బానోతు రవీందర్, ఏనుగు రవీందర్‌రెడ్డి, రొంటాల సదయ్య, తదితరులు ఉన్నారు.

విరాళాలు బాధితులకు అందించాలి

భూపాలపల్లి రూరల్: మోరంచపల్లి బాధితులను ఆదుకోవడానికి రెండు నెలల క్రితం సింగరేణి, వివిధ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో మోరంచపల్లి వరద బాధితుల కోసం ఇచ్చిన నిధులను అధికారులు బాధితులకు అందించి ఆదుకోవాలని బీజేపీ వరంగల్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ చాడ రఘునాథరెడ్డి అధికారులకు బుధవారం విజ్ఞప్తి చేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో విఫలమైన ప్రభుత్వం కనీసం దాతలు ఇచ్చిన నిధులను కూడా గ్రామస్తులకు ఇవ్వకుండా తాత్సారం చేయడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులు , అధికారులు స్పందించి ఆ నిధులను త్వరగా బాధితులకు అందించాలని కోరారు. లేదంటే గ్రామస్తులతో కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

గుడుంబా స్వాధీనం

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి వద్ద మేడిగడ్డ బ్యారేజి అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద బుధవారం గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా నడికూడ గ్రామానికి చెందిన జనగాం సమ్మయ్యను గుడుంబా తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

గణనాథుడికి ఘన వీడ్కోలు



ఏటూరునాగారం : నిమజ్జనానికి తరలుతున్న గణేశ్ విగ్రహాలు



వెంకటాపురం(కె): వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

వెంకటాపురం(కె): మండలంలో ఘనంగా గణపతి నిమజ్జన కార్యాక్రమాన్ని బుధవారం గణపతి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయం వీధి, జక్కుల వారి వీధి, రజక బజార్‌లలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవ విగ్రహాలను వెంకటాపురం మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం పాత్రాపురం పంచాయతీలోని పాలెం వాగులో నిమజ్జనం నిర్వహించారు. కాగా శివాలయం వీధిలో లడ్డు వేలం పాట రూ.17,516 తలండి నరేష్ దక్కించుకోగా, కలశం పాటను మాటూరి వెంకట్ రూ.19,516దక్కించుకున్నారు.

ఏటూరునాగారం: మండలంలోని గణపతి నిమజ్జనం కన్నులపండువగా జరిగింది. డప్పుచప్పుళ్లు, కోలాటం నృత్యాల మధ్య శోభయాత్రను కొనసాగించారు. రామాలయం ఆలయంలోని గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మహానైవేద్యం లడ్డు రూ. 27, 116 ధర పలుకగా చల్లా శ్రీనివాస్ దంపతులు పాడుకున్నారు. దూప దీప నవైద్యాలను సమర్పించి దర్శించుకున్నారు. శివుడు, నాగశివుడు, పెండ్యాల సంతోష్, పోగుల లక్ష్మీనారాయణ, లాలయ్య, వినోద్, రాజు, సంతోష్, మహేంద్, విక్రమ్, సతీష్, సునీల్, బూర సురేష్, అలువాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ముల్లకట్ట వద్ద బందోబస్తు

మండలంలోని ముల్లకట్ట వద్ద వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పోలీసులు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్రేన్, లైటింగ్‌లను ఏర్పాటు చేశారు. వరుస క్రమంలో రథాలను పంపిస్తూ విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు.

ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద గోదావరి నదిలో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సౌకర్యాలను బుధవారం తహసీల్దార్ సంధ్యారాణి, సీఐ రాజు, సర్పంచ్ రామ్మూర్తి, ఎస్సై కృష్ణప్రసాద్‌లను పరిశీలించారు. ఉత్సవాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలో నవరాత్రులు పూర్తి చేసుకొని నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు. లడ్డు పాట వేలం కోసం భక్తి శ్రద్ధలతో వచ్చి వేలంలో లడ్డును దక్కించుకుంటున్నారు. భక్తులు మండపాల ఆలయ కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేశారు. మండలంలోని వినాయకులను తుపాకులగూడెం సమ్మక్క సాగర్‌బ్యారేజీ వద్ద నిమజ్జనం చేశారు. ఎస్సై సురేష్ ఏర్పాట్లు చేసి ఎలాంటి సంఘటనలకు తావులేకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

వాజేడు: మండలంలో వాడ వాడలా గణపతి నిమజ్జనాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. వాజేడు, పెద్ద గొల్లగుడెం, ప్రగళ్లపల్లి, జగన్నాథపురం, గుమ్మడి దొడ్డి, జగాల పల్లి ఇల్లా గ్రామాల్లో నిమజ్జన కార్య క్రమాలను ప్రారభించారు. ముందుగా మంటపాల వద్ద లడ్డు పాటలను నిర్వహించారు. జగన్నాథపురంలో లడ్డు పాట నిర్వహించగా అత్యధికంగా రూ,30, 316లు పలికింది. ఎస్సీ వాడలో రూ.25,116, నాగారంలో రూ.21,000 లడ్డు పాట పలికింది. నవరాత్రులు నిర్వహించిన అనంతరం స్వామి వారిని ఊరేగింపుగా నృత్యాల నడుమ సంతోషంగా తీసుకు వెళ్లి పూసూరు వద్ద గోదావరి బ్రిడ్జిపై నుంచి స్వామి వారిని నిమజ్జనం చేశారు.



ఊరేగింపులో నృత్యం చేస్తున్న భక్తులు



ఏటూరునాగారం: గణేశ్ రథం ముందు నృత్యం చేస్తున్న మహిళలు



ఏటూరునాగారం : లడ్డూను కైవసం చేసుకుంటున్న చల్లా శ్రీనివాస్ దంపతులు



ముళ్లకట్ట వద్ద నిమజ్జనం చేస్తున్న భక్తులు



క్రేన్ ద్వారా నిమజ్జనం చేస్తున్న దృశ్యం



డ్రెస్‌కోడ్ తో నిమజ్జనానికి వెళ్తున్న సేవా యూత్ సభ్యులు ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



ముళ్లకట్ట వద్ద నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ సంధ్యారాణి, సీఐ రాజు.



కన్నాయిగూడెంలో..



వాజేడు: స్వామి వారిని ఊరేగిస్తున్న ఎస్సీ కాలనీవాసులు

కాంగ్రెస్‌లో చేరిన కాల్వపల్లి సర్పంచ్

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్ మాదిరెడ్డి అరుణ సంపత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జాతీయ మహిళా కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని విధాలుగా అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీకి ప్రజా అదరణ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, తాడ్వాయి బీసీ సెల్ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ యాశాడపు మల్లయ్య, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారాయణ, జిల్లా నాయకులు నర్సింహులు, ఓదెలు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ అరుణ సంపత్‌రెడ్డి

'ఆశ'లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తలతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆశ కార్యకర్తల నాయకురాలు బొగ్గం సరిత అన్నారు. బుధవారం మండలంలోని చెల్పాక గ్రామంలోని రొయ్యూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్ సుమలతకు అందజేశారు. అనంతరం సరిత మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో, మైదాన ప్రాంతంలో 18 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని ప్రభుత్వం నిర్వహించిన అనేక కార్యక్రమాలు సర్వేలు నిర్వహించి ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు.ఆశ వర్కర్ల 18 రకాల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అరుణ, మాధవి, వినోద, జి నాగమణి, విజయలక్ష్మి, కాసింబీ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

సంఘం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



మాట్లాడుతున్న చైర్మన్ చల్ల నారాయణరెడ్డి

కాటారం: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు చైర్మన్ చల్ల నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంఘం లావాదేవీలు, రుణాల మంజూరు, రికవరీ తదితర అంశాలను సీఈఓ ఎడ్ల సతీశ్‌కుమార్ చదివి వినిపించారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలు చేశారు. రుణాల మంజూరు, రికవరీ విషయంలో పకడ్బందీగా ముందుకెళ్లాలని, రుణగ్రస్తుల నుంచి రుణాలు రికవరీ చేసి కొత్త లోన్లు మంజూరుకు చర్యలు చేపట్టాలని పీఏసీఎస్ అధికారులను పాలకవర్గం ఆదేశించింది. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దబ్బేట స్వామి, డీసీఓ ఆడిటర్ రాధిక, కేడీసీసీ సూపర్‌వైజర్ రాజిరెడ్డి, ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, డైరెక్టర్లు అజయ్‌కుమార్, రాజునాయక్, కృష్ణవేణి, బాసాని హిమాకర్, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయత సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

భూపాలపల్లి రూరల్: ఆత్మీయత సేవా సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక హనుమాన్ గుడి ప్రక్కన నివాసం ఉంటున్న వలస కూలీలకు, నిరుపేద కుటుంబాలకు అన్నదానం చేశారు. అన్నదానానికి సహకరించిన దాతలకు ఆత్మీయత సేవా సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు బయ్యన మహేందర్, సభ్యులు పఠాన్ షాకీర్, క్రాంతికుమార్, కిరణ్‌లు పాల్గొన్నారు.



సాంబమూర్తికి ఆర్థిక సాయం

ఎస్ఎస్ తాడ్వాయి : రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన తాటికొండ సాంబమూర్తికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. ఇందిరానగర్‌కు చెందిన సాంబమూర్తి ప్రమాదంలో గాయపడి తన రెండు కాళ్లు కోల్పోయిన అయనకు జెడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు రూ.5 వేల నగదును ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఉపాధ్యక్షులు చల్లా రజినీకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, నాయకులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

2005–06లో ఇందిరానగర్ పాఠశాలలో తన సోదరి తాటికొండ శారదతో చదువుకున్న పూర్వ విద్యార్థులు సాంబమూర్తి ఆర్థిక ఇబ్బంది తెలుసుకొని వారి వంతు సాయంగా రూ.6600 నగదును ఆర్థిక సాయంగా అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు సాంబయ్య, ఠాకూర్ సురేందర్ సింగ్, నూనె రాజు, దాసరి ప్రవీణ్‌కుమార్, రేగ భార్గవ్, తుమ్మల రాజేందర్, సేనాపతి, అభిలాస్ నాయుడు, చిరంజీవి, శ్రీనివాస్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సాంబమూర్తికి నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ములుగులో గులాబీ జెండా ఎగరడం తథ్యం



మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై నినాదాలు చేస్తున్న మెట్టు శ్రీనివాస్, కార్యకర్తలు

- ఆర్అండ్‌బీ సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్

కన్నాయిగూడెం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ములుగులో నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆర్అండ్‌బీ శాఖ సంస్థ చైర్మన్, మూడు మండలాల ఇన్‌చార్జ్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య అధ్యక్షతన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్, ములుగు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని రాబోయే ఎన్నికల్లో ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలుపించుకోవాలన్నారు. కార్యక్రమంలో తుమ్మమల్లారెడ్డి, పూజారి సత్యనారాయణ, ఆలం రాంబాబు, చిలుముల రాంబాబు, కావిరి చిన్ని కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు సునార్కని సుధాకర్, నర్సింహారావు, నాగమల్లయ్య, వెంకటయ్య, రాంబాబు, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ బీఆర్ఎస్‌లో చేరిన గోపాల్‌రెడ్డి



బీఆర్ఎస్ పార్టీలో చేరిన గోపాల్‌రెడ్డి

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని బయ్యక్కపేటకు చెందిన సీనియర్ నాయకుడు పత్తి గోపాల్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికే చేరారు. వారం క్రితం బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన గోపాల్‌రెడ్డి మళ్లీ నిర్ణయాన్ని మార్చుకొని జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు అధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరాడు. ఆయనకు లక్ష్మణ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్‌లోనే పనిచేస్తున్నానని, తన తొందర పాటు నిర్ణయంతో పార్టీ మారానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులందరికీ గణేశుడి శుభాలు కలగాలి



విజేతలకు లడ్డు అందజేస్తున్న తహసీల్దార్ రవీందర్

ఎస్ఎస్ తాడ్వాయి : భక్తులందరికీ గణేషుడి శుభాలు కలగాలని తహసీల్దార్ కోట రవీందర్ అన్నారు. బుధవారం స్థానిక వినాయకుని మండపం వద్ద నవతరం యూత్ అధ్వర్యంలో లడ్డు లక్కీ డ్రాకు తహసీల్దార్, సర్పంచ్ ఇర్స సునీల్ ముఖ్య అతిథిగా హాజరై డ్రా తీశారు. ఈ డ్రాలో మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకుడు రాజుకు 9 కేజీల గెలుపొందగా, రెండవ బహుమతిగా మూడు తులాల వెండి విగ్రహం తాడ్వాయికి చెందిన కొత్తపేట శ్రీరాములకు లభించింది. లడ్డు, వెండి విగ్రహాలను తహసీల్దార్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు గంట మనోజ్‌రెడ్డి, తాటి దిలీప్, గట్టు వంశీ, గట్టు భరత్, విజయ్, సరోజ్‌రెడ్డి, నాగిరెడ్డి, కోట రినిత్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



భగత్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను బుధవారం డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గుండమల్ల సాగర్ మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండగొర్ల సంజు, కాట గోవర్ధన్, గుమ్మడి చంటి, మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

ఘనంగా సాయిబాబా జయంతి



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని షిర్డిసాయి బాబా ఆలయంలో బాబా జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆలయంలో సాయి బాబా ఉత్సవ విగ్రహానికి అర్చకులు సుదర్శనస్వామి పంచామృత అభిషేకాలు, పుష్పార్చనలను నిర్వహించారు. కాగడ హారతి, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేర్గు సత్యం, కృష్ణ, తిరుపతి, స్వామి, మైనర్ బాబు, రాజశేఖర్, యాదగిరి, శంకర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందజేస్తున్న సీడీపీఓ శిరీష

వెంకటాపురం(కె): స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లలో బుధవారం గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని గుడ్లను ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష అందజేశారు. అంగన్‌వాడీ టీచర్స్, అయాలు సమ్మె చేస్తుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీల్లో అంగన్ వాడీ సెంటర్స్‌కు స్టాక్‌ను తరలించి అక్కడి బాలింతలకు చిన్నారులకు అందజేస్తున్నట్లు శిరీష తెలిపారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ ముత్తమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పుష్పవతి, చంద్రకళ, శిరీష తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ దాడులు

కాళేశ్వరం: కాళేశ్వరంలోని గణేష్ నిమజ్జనం సందర్భంగా బెల్టుషాపులపై ఎక్సైజ్ అధి కారులు దాడులు చేశారు.బుధవారం షాపుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని సీజ్ చేశా రు. పలువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.